www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 18 నవంబర్ 2025

'ప్రజాశక్తి'వార్తకు స్పందన
అన్నప్రసాద క్యాంటిన్లో 'ఈ-హుండి' ఏర్పాటు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

అమ్మవారి క్యాంటీన్ వద్ద 'ఈ-హుండికి బ్రేక్... కానుకలు బ్యాక్..' పేరుతో 'ప్రజాశక్తి'లో ప్రచురితమైన వార్తకు టిటిడి అధికారులు స్పందించి, నూతన 'ఈ హుండీ'ని ఏర్పాటు చేశారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఎస్వీ క్యాంటీన్ వద్ద, దాతలు విరాళాలు అందించేందుకు ఈ హుండీ ఏర్పాటు చేశారు. మూడు నెలలుగా అది పనిచేయకపోవడంతో, టీటీడీకి రావాల్సిన కానుకలకు బ్రేక్ పడ్డాయి. ప్రజాశక్తిలో దీనిపై వార్తా కథనం ప్రచురించి, అమ్మవారి బ్రహ్మోత్సవాల్లోపైనా ఇది సరిచేయాలని భక్తుల కోరికను వెల్లడించారు. స్పందించిన టిటిడి ఉన్నతాధికారులు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడంతో, అమ్మవారి ఎస్వీ కాంటీన్ వద్ద కొత్త ఈ-హుండీని ఏర్పాటుచేసి, సోమవారం నుంచి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

అమ్మవారి బ్రహ్మోత్సవం ఆరంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరిపారు. ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. అనంతరం టీటీడీ ఈవో శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ, సోమవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి వాహన సేవలో పాల్గొని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకష్ణ, డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి.శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన అదష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు టిటిడి ఆలయాల్లో అన్నప్రసాదాలు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థం రోజున దాదాపు 50 వేలకు పైగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుచానూరు, తిరుమలలో శ్రీ పద్మావతీ అమ్మవారిని, శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజివో గిరిధర్, ఏవీఎస్వో రాధాకష్ణ మూర్తి, టిటిడి ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్ పాల్గొన్నారు.

గ్రేటర్లోకి మరో 10 పంచాయతీలు
నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

గ్రేటర్ తిరుపతి పరిధిలోకి మరో పది గ్రామ పంచాయతీలను విలీనం చేయనున్నారు. ఈ నెల 18న నగరపాలక సంస్థ అధికారులు అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలు ఆమోదించనున్నారు. ఎస్వి సెనెట్ హాల్లో ఉదయం 10 గంటలకు కౌన్సిల్ సమావేశం జరగనుంది. అక్టోబర్ 24న తిరుపతి నగర పాలక సంస్థలో 63 గ్రామాలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆ 63 గ్రామాలు, హాబిటేషన్లను యూనిట్లుగా మార్చి అందులో 53 గ్రామ పంచాయతీలు మాత్రమే విలీనం కోసం నిర్ధారించారు. గ్రేటర్ తిరుపతికి అతి చేరు వలో ఉన్న గ్రామాల ప్రజలు, రాజ కీయ నాయకుల నుంచి వచ్చిన వినతులు దష్టిలో ఉంచుకొని పట్టణ లక్షణాలు, భౌగోళిక స్వరూపం పరిగణనలోకి తీసుకొని విలీన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కొత్తగా విలీనమయ్యేవి..
తిరుపతి గ్రామీణ: బ్రాహ్మణపట్టు, కుంట్రపాకం, గాంధీపురం, పెరుమా ళ్ళపల్లి, పుదిపట్ల
చంద్రగిరి: రాయలపురం, బుచ్చినా యుడు పల్లె, పిచ్చినాయుడు పల్లె
రేణిగుంట: అత్తూరు
రామచంద్రాపురం: సి. రామాపురం

గ్రామీణ మండలం పూర్తిగా...తిరుపతి గ్రామీణ మండలం పూర్తిగా గ్రేటర్ పరిధిలో విలీనం కానుంది. గతంలో ఉన్న ప్రతిపాదనల్లో ఐదు పంచాయతీలు మాత్రమే మిగిలాయి. ప్రత్యేక మండలం కొన సాగింపు ఇబ్బందిగా మారనున్న నేపథ్యంలో గ్రామీణ మండలం మొత్తం గ్రేటర్లో విలీనం చేయనున్నారు. వైకాపా పార్టీ సర్పంచులు విలీనం ప్రతిపాదనలు తిరస్కరించి తీర్మా నాలు చేస్తుండగా.. ఎక్కువ మంది గ్రామ సర్పంచులు ఆమోదం తెలిపారు.

అలిగిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుపతి గ్రేటర్లో చంద్రగిరి మండలంలోని రామాపురం గ్రామం చేర్చడం పట్ల చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుకు, కమిషనర్ మౌర్యకు ఫోన్లో మాట్లాడినట్లు సమాచారం. చంద్రగిరి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు తిరుపతి గ్రేటర్లో కలుపుతున్నట్లు తననెందుకు ముందే సంప్రదించలేదని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యే గా ఉండి తన మాట వినకపోతే ఎమ్మెల్యే పదవి ఎందుకని ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. రామాపురం గ్రామంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కంపోస్ట్ యార్డు ఉండడంతో రామాపురం గ్రామాన్ని గ్రేటర్ లో పొందుపరచడం జరిగింది.

భవిష్యత్ సోషలిజానిదే

రేణిగుంట : భవిష్యత్ సోషలిజానిదేనని, అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో పార్టీ శ్రేణులు చైతన్యవంతులు కావాలని వక్తలు అన్నారు. సోమవారం 'సోషలిజమే భవిష్యత్ తరం' అంశంపై రేణిగుంటలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సదస్సు జరిగింది. సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, వెంకటరమణ, తులసిరాజన్ మాట్లాడుతూ రష్యాలో లెనిన్ నాయకత్వంలో ఆనాటి దోపిడీ వ్యవస్థను ప్రజల సహకారంతో కార్మికవర్గ నాయకత్వంలో కూలదోశారని వివరించారు. పంచవర్ష ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో లెనిన్ పాత్ర ఉందన్నారు.

అందరూ మైనర్లేనా..!
పోలీసుల అదుపులో ఇద్దరు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

'ఈ దేశం ఎటుపోతుందో'... గిరిజన బాలికను ఇద్దరు ట్రాప్ చేసి ఓ ఇంటిలో నిర్బంధించి, అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతి స్కావెంజర్స్ కాలనీకి చెందిన 12 ఏళ్ల గిరిజన బాలిక వారం రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయింది. బాలిక ఆచూకి కోసం చుట్టుపక్కల వెతికిన కుటుంబ సభ్యులు, ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీలేరుకు చెందిన ఇద్దరు ఓ మహిళా ద్వారా బాలికను ట్రాప్ చేసి ఇంటి నుంచి రహస్యంగా తీసుకెళ్లి, చంద్రగిరి సమీపంలోని శ్రీనివాస మంగాపురం వద్దనున్న గాంధీపురంలోని ఓ ఇంటిలో మూడు రోజులు నిర్బంధించి, ఆ ఇద్దరు బాలికపై అత్యాచారం చేశారు. వారి నుంచి ఎలాగోలా తప్పించుకొని ఇంటికి తిరిగి వచ్చిన బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి, విచారణ చేపట్టిన పోలీసులు నిందితులు ఇద్దరిని సోమవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితులిద్దరూ మైనర్లు అని వెల్లడి కావడంతో, పోలీసుల ఆధ్వర్యంలో వయసు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వయసు నిర్ధారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

మెప్మా పరిధిలో ప్రతి రూపాయికీ రిసిప్ట్ ఇవ్వాలి : ఐద్వా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న పొదుపు సంఘాలలో సభ్యులు పుస్తకాలు కొన్నా, ఆడిట్ చేయించినా, ప్రతి సంవత్సరం సభ్యత్వం చెల్లించినా దేనికీ రశీదులు ఇవ్వడం లేదని కమిషనర్ మౌర్యకు సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు ఇది అవినీతి జరగడానికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందని, ఇప్పటికే కొన్ని పొదుపు సంఘాలలో అవినీతికి పాల్పడిన ఘటనను చూస్తున్నామని, మెప్మాలో వసూలు చేసే ప్రతి రూపాయికీ రిసిప్ట్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి. సాయి లక్ష్మి, నగర కార్యదర్శి మాసుపల్లి జయంతి, నగర అధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్ ఉన్నారు.

ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో దోపిడీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జిల్లావ్యాప్తంగా ఎరువుల అంగళ్లలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికంగా అమ్ముతున్నారని రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి జేడీకి వినతిపత్రం ఇచ్చారు. అక్టోబర్లో పొటాషియన్ 1500 ఉంటే ప్రైవేట్ అంగళ్లలో 1850 అమ్మారని తెలిపారు. యూరియా గ్రోమోర్ 265 రూపాయలకు అమ్మాల్సి ఉండగా 300 తగ్గకుండా అమ్మారని తెలిపారు. ఆర్బికెలలో యూరియా వచ్చిన వెంటనే అయిపోవడంతో ప్రైవేట్ అంగళ్లను రైతులు ఆశ్రయిస్తున్నారన్నారు. ఇదే అదనుగా అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. రైతులకు అవసరమైనంత ఎరువులను ఆర్బికెల్లో అందుబాటులో ఉంచాలని కోరారు.

ఈఎస్ఐ స్థలాన్ని కాపాడండి : డాక్టర్ శ్యాంబాబు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి ఆర్.సి. రోడ్ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ ఈఎస్ఐ ఆసుపత్రికి చెందిన స్థలాన్ని ఆక్రమణదారులనుండి కాపాడాలని ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఈఎస్ఐ లబ్ధిదారులు కోరుతున్నారు. ప్రస్తుతం ఆర్. సి. రోడ్ వైపున ఆసుపత్రి లోనికి వచ్చేందుకు ఒకటే రహదారి ఉండటంతో లోనికి వచ్చేందుకు పెద్ద వాహనాలు, పెద్ద అంబులెన్సు తరహా వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ క్రమంలో ఆసుపత్రి వర్గాలు ఈఎస్ ఐ కార్పొరేషన్ సహకారంతో ఆసుపత్రి ముఖ ద్వారంలో మరో రహదారి (గేటు) నిర్మించేందుకు పూనుకోవడంతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆసుపత్రి ముందున్న ఈఎస్ ఐ స్థలం తమదని అడ్డుపడుతున్నారు. సోమవారం ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు తన సహచర డాక్టర్స్, సిబ్బంది, ఇఎస్ఐ లబ్ధిదారులు విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం కోసం ఉపయోగకరంగా వున్న స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులనుండి కాపాడాలని అధికారులను కోరారు. ఈ విషయమై కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్, రెవిన్యూ ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు.



ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావుకు వినతిపత్రం ఇస్తున్న సాధన సమితి నేతలు

బాలాజీ రైల్వే డివిజన్ ఉద్యమం చేపట్టాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

విశాఖ ఉక్కు ఉద్యమం తరహాలో తిరుపతి రైల్వే బాలాజీ డివిజన్ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని, దీనికోసం తిరుపతి బంద్కూ వెనుకాడబోమని వక్తలు అన్నారు. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కుప్పాల గిరిధర కుమార్ అధ్యక్షతన బాలాజీ రైల్వే డివిజన్ సాధనకు సంబంధించి ప్రజా సంఘాలు మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం ఓ ప్రైవేట్ హొటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ అధ్యయనాల సమితి వ్యవస్థాపకులు భూమన సుబ్రమణ్యాం రెడ్డి, తిరుపతి ఫిల్మ్ సొసైటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు కష్ణయ్య, ఫిల్మ్ సొసైటీ నాయకులు సి ఆర్ కే శేషగిరిరావు , ప్రొఫెసర్ స్వరాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుప్పాల గిరిధర్ కుమార్, రాయలసీమ అధ్యాయనాలు సమితి వ్యవస్థాపకులు భూమన సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఉద్యమం తరహాలో తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధించుకో వలసిన అవసరం ఉందని దీనికి మేధావులు, రాజకీయ పార్టీలకు అతీతంగా నేతలు, కవులు, రచయితలతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులతో పాటు డాక్టర్లు ఐక్యంగా ఉండి సాధించుకుంటే తప్ప బాలాజీ డివిజన్ వచ్చే పరిస్థితి లేదన్నారు. వెనకబడిన ఉమ్మడి చిత్తూరు జిల్లా రైల్వే పరంగా ఎంతో వెనకబడి ఉందని, ఇక్కడ వనరులు ఉన్నా రైల్వే ప్రాజెక్టులు, ఉద్యోగాలు రావడం లేదన్నారు. పాలకులు ఉమ్మడి చిత్తూరు జిల్లా రైల్వే అభివద్ధికి ఎలాంటి చొరవ చూపడం లేదన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో భూపాల్ నాయుడు, బుజ్జి బాబు నాయుడు, నీలేష్ కుమార్ పాల్గొన్నారు

కేంద్రం దృష్టికి తీసుకెళ్తా : ఎంపి

బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి నాయకులు సోమవారం చిత్తూరులో చిత్తూరు ఎం.పి దగ్గుమళ్ళ ప్రసాద రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు కేంద్రం దష్టికి తీసుకువెళతానన్నారు. కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లి బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు వలన స్థానికంగా ఉద్యోగావకాశాలు, వ్యాపార అభివద్ధి మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడుతూ మనందరి విజన్ తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ అని అన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరుపతి జిల్లా కమిటీ, యూనివర్సిటీ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని పరిపాలన భవనం ఎదుట ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు తిరుపతి నగరంలో కచ్చపి ఆడిటోరియంలో డిసెంబర్ 12, 13,14 తేదీలలో నిర్వహిస్తున్నమన్నారు. డిసెంబర్ 12న భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి జిల్లాలో చదువుతున్నటువంటి వేలాది మంది విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తిరుపతిలో జరగబోయే రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 600 మంది కార్యకర్తలు హాజరవుతారని వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఇచ్చినటువంటి హామీలు తీర్చలేదని, బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యార్థులకు తీరని ద్రోహం

చేసిందని వాపోయారు. రాష్ట్రంలో 7400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు కేటాయించాలని, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెస్ చార్జెస్ 3000 వరకు పెంచాలని కోరారు. రాష్ట్రంలో వైద్య విద్యని ప్రైవేటీకరణ చేయకూడదని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం హామీలన్నీ వెంటనే అమలు పరచకపోతే ఈ 25వ రాష్ట్ర మహాసభల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకొని, భవిష్యత్తులో పెద్ద ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవిత్ర ,నరేంద్ర , గీత , అనిత ,నరసన్న పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపులో అలసత్వం వద్దు

మామిడి గుజ్జు పరిశ్రమాధిపతులకు సూచన
పరిశ్రమల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం
సమీక్షా సమావేశంలో మంత్రి మండిపల్లి

చిత్తూరు కలెక్టరేట్లో పల్ప్ పరిశ్రమాధిపతులతో మంత్రి సమీక్ష

ప్రజాశక్తి - చిత్తూరు (యాదమరి)

మామిడి రైతులను పల్ప్ పరిశ్రమాధిపతులు ఆదుకోవాలి' అని చిత్తూరు జిల్లా ఇన్ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి సూచించారు. మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో అలసత్వం వద్దన్నారు. చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సుమిత్కుమార్ అధ్యక్షతన సోమవారం మామిడిపండ్ల పరిశ్రమల యజమానుల సమీక్షా సమావేశానికి జిల్లా ఇన్ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎంఎల్ఎ డాక్టర్ మురళీమోహన్ హాజరయ్యారు. మంత్రి రాంప్రసాద్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. కేజీ మామిడికి రూ.4 మద్దతు ధర ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసిందన్నారు. ధర లేని కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో గిట్టుబాటు ధరగా రాష్ట్ర ప్రభుత్వం కేజి మామిడికి రూ.4 మద్దతు ధర ప్రకటించగా, ప్రొసెసింగ్ యూనిట్లు రూ.8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు చిత్తూరు జిల్లాలోని రైతులకు 31,929 మంది రైతులకు కే.జి మామిడికి రూ.4 సబ్సిడీ చొప్పున మొత్తం రూ.146.84 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల క్షేమాన్ని గుర్తుంచుకుని, వారి పట్ల ధాతత్వంతో ధరలు చెల్లించాలన్నారు. ప్రోత్సాహకాలు, వసతులు కల్పించి పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం శర వేగంగా ముందడుగు వేస్తోందన్నారు. జిల్లాలో గుజ్జు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, విద్యుత్ ఛార్జీ సమస్యలు, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన మద్దతు ధర విషయంలో నిర్ణీత సమయంను నిర్దేశించుకుని ముందుకు వెళ్ళాల్సిందిగా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంకు సూచించారు.

చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ గుజ్జు పరిశ్రమ రైతుల ఉత్పత్తుల పై ఆధారపడి ఉందని, రైతులు సైతం పరిశ్రమల పై ఆధార పడి ఉన్నారన్నారు. గుజ్జు పరిశ్రమలు, మామిడి రైతులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మామిడి రైతుల ఇబ్బందుల దష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 సబ్సిడీ ప్రకటించిందని, పరిశ్రమల నుంచి ఎంత ధర రైతులకు పరిశ్రమ యజమానులు చెల్లిస్తారో.. సమగ్రంగా వివరణ ఇవ్వాలని పల్ప్ పరిశ్రమల ప్రతినిధులను ఆయన కోరారు. ప్రభుత్వం సబ్సిడీ నాలుగు రూపాయలు మంజూరు చేసిందని.., గుజ్జు పరిశ్రమలు మద్ధతు ధరలు చెల్లించడంలో జాప్యం జరుగుతోందన్నారు. మద్దతు ధరలు చెల్లించడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో పరిశ్రమలు చెల్లించాల్సిన వివరాలను వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదించాలన్నారు. రైతు కష్టాన్ని దష్టిలో ఉంచుకుని ధరలు సూచించాలన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో 2.40 లక్షల మెట్రిక్ ల మామిడిని జూన్, జూలై మాసాలలో రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు సమీకరించడం జరిగిందన్నారు. జూలై నెల మధ్యలో మామిడి మార్కెట్ లో ధర పెరిగి రైతులకు మంచి ధరలు వచ్చాయన్నారు. జిల్లాలో కొన్ని గుజ్జు పరిశ్రమలు రైతులకు చెల్లిస్తున్న మద్ధతు ధరలు తమిళనాడు కష్ణగిరిలో చెల్లిస్తున్న దానికంటే తక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. మద్దతు ధర విషయంలో గుజ్జు పరిశ్రమలు, రైతులు పరస్పర సహకారంతో మాత్రమే అభివద్ధి చెందాలన్నారు. పల్ప్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువ అవ్వడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని నిస్సహాయత వ్యక్తం చేశారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జిఎస్టిని తగ్గించాలని, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, పల్ప్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఎగరాలి సహకార జెండా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు)

రానున్న రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషించనున్నాయని తంగేళ్ల సహకార సంఘం చైర్మన్ బీమాల భాస్కర్ అన్నారు. స్థానిక తంగేళ్లపాలెం సహకార సంఘ కార్యాలయం వద్ద సోమవారం జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించారు. సంఘం సీఈవో చిరంజీవి రెడ్డితో భాస్కర్ సహకార జెండాను ఎగురవేశారు. 2047 నాటికి భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అవసరమైన జాతీయ లక్ష్యాలను సహకార సంఘాలు ముందుకు తీసుకెళ్తాయని చెప్పారు. శ్రీకాళహస్తి సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి విజయ్ కుమార్, డిసిసి బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీసిటీ పరిశ్రమల వితరణతో నూతన విద్యావసతులు ప్రారంభం

ప్రజాశక్తి - సత్యవేడు

శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, వీఆర్వీ పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత చర్యల్లో భాగంగా రూ.58 లక్షలతో నిర్మించిన నూతన విద్యా వసతులను ఆయా సంస్థల ప్రతినిధులు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. సత్యవేడులో 46 లక్షల రూపాయలు వెచ్చించి 3 విశాల గదులతో నిర్మించిన బీసీ బాలుర కళాశాల హాస్టల్ భవనాన్ని ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా పరిశ్రమ ఎండీ హాజీమే కజోకా, శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు.గతంలో హాస్టల్ విద్యార్థులు శిథిలావస్థకు చేరిన భవనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నూతన భవనంతో కష్టాలు తీరుతాయని ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి మునీంద్ర పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన శ్రీసిటీ ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ యాజమాన్యానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ డీజీఎం వెంకటేష్, సిఎస్ఆర్ కమిటీ సభ్యులు మల్లీశ్వరన్, పద్మి, మహేష్, ప్రసాద్, హాస్టల్ వార్డెన్లు రామయ్య, గంగాధరం, శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో శ్రీసిటీలోని చార్ట్-వీఆర్వీ పరిశ్రమ రూ. 12 లక్షల ఖర్చుతో సత్యవేడు మండలం వానెల్లూరు గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనం, వంటగదులను వీఆర్వీ సంస్థ డైరెక్టర్ (హెచ్ఆర్) యామిని సిన్హా, తయారీ విభాగం హెడ్ ప్రసంజిత్ లాంఛనంగా ప్రారంభించారు. గతంలో అంగన్వాడీ కేంద్రానికి భవన వసతి లేక సమీప ప్రాథమిక పాఠశాల ఆవరణలో కేంద్రాన్ని నిర్వహించేవారు. కొత్త భవన నిర్మాణంతో వారి ఇబ్బందులు తొలిగాయి.

ఎస్సీ, ఎస్టీలకు ఇంటి స్థలాలివ్వండి

ప్రజాశక్తి - కేబీపురం: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన దళిత, గిరిజనులకు ఇంటి స్థలాలివ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్దన్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కొత్తూరు దళితులతో కలిసి సోమవారం నిరసన తెలిపారు. గత ప్రభుత్వంలో 25 మంది దళితులకు, 10 మంది గిరిజనులకు ఆన్లైన్ పేర్లు నమోదు చేసినప్పటికీ పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం స్పందించి జీఓ మేరకు మూడు సెంట్లు చొప్పున స్థలం కేటాయించాలన్నారు. ఇంటి పట్టా మంజూరు చేసి, పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం తహశీల్దార్ రోశయ్యకు వినతి పత్రం అందజేశారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు, నాగరాజు, వరలక్ష్మి, నాగమ్మ, శకుంతల, సుమలత, సుప్రియ, విజయ, మల్లీశ్వరి, పోలమ్మ, శీనమ్మ, చెంచమ్మ, లలిత, ఉష, కుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించండి

ప్రజాదర్బార్లో సిపిఎం నాయకుల వినతి

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలం, పేరడం గ్రామ గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న గిరిజనులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడుతున్న ప్రజా దర్బార్లో సత్యవేడు సిపిఎం కార్యదర్శి మెలుగు రవి కలెక్టర్కు గిరిజనుల తరుపున వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరములుగా పేరడం గ్రామ గిరిజనులు విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని తెలియజేశారు. ఈ విషయమై సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈకి, ఏడీకి పలుమార్లు అర్జీలు సమర్పించిన విద్యుత్ సౌకర్యం కల్పించలేకపోయారన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వద్దకు వెళ్లి విన్నవించుకోవడం తప్పుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక తహశీల్దార్ కూడా విచారించి గిరిజనులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిఫార్సు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పేరడం గ్రామ గిరిజనులకు విద్యుత్ సౌకర్యం కల్పించవలసిందిగా కోరారు. కలెక్టర్ స్పందిస్తూ దీనిపై సంబంధిత అధికారులను పంపి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశీలమ్మ, లక్ష్మి, కొల్లాపూర్ వీరమ్మ, మారెమ్మ, వీరమ్మ, వెంకటమ్మ, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ధనపాల్కు సత్కారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ మొదిలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రతిపాదనలతో పుత్తూరు మున్సిపాలిటీ, గేట్ పుత్తూరుయిజ చెందిన ఎస్ఎస్ ధనపాల్ పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గజమాల, శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లాహ్ యొక్క అశీసులు మీకు ఎల్లప్పుడు తోడు, మీకు మరెన్నో పదవులు రావాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పుత్తూరు పట్టణ అధ్యక్షులు జీవరత్నం నాయుడు, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మహమ్మద్ నబి, పుత్తూరు పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అమీర్జాన్, కరీం అలీషా, రంజాన్, పటేల్, రజామహమ్మద్, ముస్తఫా, హమీద్ బాషా, సర్దార్, మహమ్మద్, రాజు, హైదర్, సాబీర్ ఆలీ,యాక్బల్, ఈశ్వర్ యాదవ్, రజిని, మోహన తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీలకు శ్రీ ప్రగతి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -కోట : ఐ డీల్ ప్లే అబాకస్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన తమిళనాడు రాష్ట్ర స్థాయి ఆన్లైన్ కాంపిటేషన్ లో శ్రీ ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ ప్రగతి విద్యా సంస్థల కరెస్పాండంట్ పసుపులేటి కిషోర్ మాట్లాడుతూ 1వ తరగతి చదువుచున్న సీహెచ్.హన్నాహ రాజ్ పాల్ జెడ్ టు బి కేటగిరిలో మొదటి బహుమతి గెలుచుకున్నదని, 5వ తరగతి చదువుచున్న సీహెచ్ శ్యాంవేల్ రాజ్ పాల్ ఏవన్ కేటగిరిలో ఫిఫ్త్ ప్రైజ్ సాధించాడని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు జనవరి 7 వ తేది జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

కదిరిమంగళం ప్రశాంతికి డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కదిరిమంగళం ప్రశాంతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య సంధ్యరాణి, ఆచార్య పీ.వెంకటకృష్ణ మార్గదర్శకత్వంలో "అన్ అడాప్టివ్ బిగ్ డేటా డ్రైవెన్ ఫ్రేమ్వర్క్ ఫర్ సైబర్ అటాక్ డిటెక్షన్ విడ్ యూజర్ బిహేవియర్ అనలిటిక్స్ యూజింగ్ ఫెడరేటెడ్ లెర్నింగ్ మోడల్స్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ప్రస్తుతం కదిరిమంగళం ప్రశాంతి అదే విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. ప్రొఫెసర్ సంధ్యరాణి, డాక్టర్ వెంకటకృష్ణ ఆమెకు అభినందనలు తెలిపారు.

సతీష్ కుమార్ది హత్యే

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): టిటిడి మాజీ ఏవీఎస్ఓ సతీష్ కుమార్ది కుట్ర పూరిత హత్యేనని, ఈ హత్య వెనుక ఉన్న వాస్తవాలు వెలుగులోకి రావాలంటే ఈ కేసును సిబిఐ, సిబిసిఐడికి అప్పగించాలని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొన్న రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హత్య జరిగిన కొన్ని గంటల్లోనే ఇది ఆత్మహత్యని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియాకు చెప్పడం దారుణమని, ఆనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

పిజిఆర్ఎస్కు 313 అర్జీలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీదారుడుకి సకాలంలో పరిష్కారం మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం డిఆర్ఓ నరసింహులుతో పాటుస్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, రోజ్ మాండ్, సుధారాణితో కలసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. రెవిన్యూ శాఖకు సంబంధించి 199, పంచాయతీరాజ్ 12, రిజిస్ట్రేషన్ శాఖ 10, పోలీసు శాఖ 12కు అర్జీలు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.

ప్రపంచ ప్రీమెచ్యూర్ బేబీస్ దినోత్సవం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ప్రపంచ ప్రీమేచ్యూర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అకాలంలో పుట్టిన శిశువుల సంరక్షణ, వారి ఆరోగ్య సమస్యలు, తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత వంటి అంశాలపై వైద్యులు సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి నీయోనేటల్ కేర్ పొందిన చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు హాజరై అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నీయోనాటాలజిస్ట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రీమేచ్యూర్ బేబీలకు ప్రత్యేక చికిత్స, సమగ్ర వైద్య సంరక్షణ అవసరమన్నారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో లెవెల్-3 ఎన్ఐసియు, అత్యాధునిక వెంటిలేటర్లు, సిపిఏపి, హెచ్ఎఫ్ఓవి, టీపీఎన్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రీమేచ్యూర్, న్యూబార్న్ బేబీస్ను సురక్షితంగా ఎన్ఐసియుకి తరలించేందుకు ప్రత్యేక నీయోనేటల్ ట్రాన్స్పోర్ట్ అంబులెన్స్ సేవ అందుబాటులో ఉందన్నారు. డాక్టర్ లతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రీమేచ్యూర్ శిశువులలో శ్వాసకోశ సమస్యలు, తక్కువ బరువు, ఉష్ణోగ్రత నియంత్రణ లోపాలు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటాయన్నారు. తమ ఎన్ఐసీయూలో ప్రతి శిశువుకు వ్యక్తిగతంగా నిరంతర మానిటరింగ్, వెంటిలేటరీ సపోర్ట్, పోషణ, హై స్టాండర్డ్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ప్రాక్టీసెస్ అందుబాటులో ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు శిశువుల సంరక్షణపై అవగాహన కల్పించడం, ముఖ్యంగా బ్రెస్ట్ ఫీడింగ్, కంగారూ మదర్ కేర్ను ప్రోత్సహించడం మా ప్రధాన బాధ్యతని తెలిపారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ మదర్ అండ్ చైల్డ్ కేర్ సేవలలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తూ, ప్రీమేచ్యూర్ బేబీల ఆరోగ్య సంరక్షణలో తమ ఆస్పత్రి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అధునాతన సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ టీమ్ఇవి అన్నీ కలిసి అత్యుత్తమ ఫలితాలను అందించడానికి సహాయపడుతున్నాయని తెలిపారు. లో కాస్ట్-హై క్వాలిటీ సేవలు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు తమ ప్రీమేచ్యూర్ బేబీలు ఎలా ఆరోగ్యంగా ఎదిగారో భావోద్వేగంతో పంచుకున్నారు. వైద్యులు కాంగరూ మదర్ కేర్ (కెఎంసీ) గురించి సులభమైన భాషలో వివరించారు. తల్లి, తండ్రి శిశువును తన ఛాతీపై చర్మానికి చర్మం తాకేలా పట్టుకోవడం వల్ల శిశువుకు వేడి, భద్రత, శ్వాస నియంత్రణ, బరువు పెరగడం వంటి ప్రయోజనాలు లభిస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనంత్, డాక్టర్ నిహారిక, డాక్టర్ కనిష్క, మదర్, చైల్డ్ విభాగపు బృందం పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చి నాయుడు కండ్రిగ మండలం, వెస్ట్ వరత్తూరులో ఉపాధి హామీ పనుల్లో భాగంగా డ్రైనేజీ కాలువల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే కోనేటీ ఆదిమూలం చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. 16 లక్షల రూపాయల నిధులు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద డ్రైనేజీ నిర్మాణానికి విడుదలైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధి పని డ్రైనేజ్కి ప్రారంభించిన ప్రదేశంలో సిబ్బంది మార్కింగ్ ఇచ్చి, కూలీలకు గరిష్ఠ కూలీ వచ్చే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులు చెల్లించాలని ఎమ్మెల్యేను కూలీలు కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. వెస్ట్ వరత్తూరు గ్రామ సచివాలయాన్ని, బుచ్చి నాయుడు కండ్రిగ అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్లను తనిఖీ చేశారు. మార్కెట్ యార్డు నిధుల నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరత్నమ్మ, గ్రామ సర్పంచి సుప్రియ దయాకర్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, ఏపిఎం మునయ్య, ఆర్డబ్ల్యూజె వింధ్య, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఒకే పాఠశాలలో టీచర్లుగా తల్లీకొడుకులు

ప్రజాశక్తి - రామచంద్రపురం: మెగా డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్గా ఎంపికైన భరద్వాజ్ మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా విధుల్లో చేరారు. తన తల్లి ఎస్జె కామేశ్వరి పనిచేస్తున్న పాఠశాలలోనే తనూ విధుల్లో చేరడం సంతోషంగా ఉందని భరద్వాజ్ తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లి కొడుకులను రాష్ట్ర ఎంఎస్ఎంఈ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఎన్.చిన్నబాబు (మురళీమోహన్), స్థానిక ప్రజలు సోమవారం సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఎస్.జె.కామేశ్వరి, 2008 డీఎస్సీలో ఎంపికై పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం)గా విధులు నిర్వహిస్తున్నారు. డీఎస్సీ 2025లో ఎంపికైన ఆమె కుమారుడు ఎం.ఎన్ భరద్వాజ, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా ఇదే పాఠశాలలో చేరడంతో పాఠశాల వాతావరణం ఆనందభరితమైంది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు సభాపతి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ నాయిక్, జయశ్రీ, హిమ బిందు, శోభ రాణి, విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విజన్తో కంపెనీలు వస్తున్నాయి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబు విజన్తోనే సాధ్యమవుతోందని, ఇందుకు నిదర్శనం విశాఖపట్నంలో జరిగిన సిఐఐ సమ్మిట్ ద్వారా 613 ఒప్పందాలతో రూ.13, 25,716 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో 16,13,188 నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రానున్నాయని టిడిపి తిరుపతి పార్లమెంటు డివిజన్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవెల విజయ్ శ్రీలు తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ మాట్లాడారు. గూడూరు డివిజన్ పరిధిలో 1400 ఎకరాలలో మరో పరిశ్రమ త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని ఎమ్మెల్యే సునీల్ తెలిపారు. సూళ్లూరుపేట డివిజన్ పరిధిలో ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్తో పాటుగా సత్యవేడు శ్రీ సిటీని అంతర్జాతీయంగా పేరు వచ్చేలా సిఐఐ సమ్మిట్ వేదికలో నిలిపారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. రాయలసీమలో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడులు తీసుకొస్తున్నారని, రాయలసీమకే ఇది మకుటంగా రానున్న రోజుల్లో మారుతుందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి పరిశీలకులు శంకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దేశ విదేశాల నుండి అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని గూడూరు పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన సమ్మేట్లో అనేక పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద మున్సిపల్ శాఖ నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గరికపాటి రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ప్రజా అవసరాల నిమిత్తం లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు ఎందుకు నిరుపయోగంగా ఉన్నాయో అర్థం కావట్లేదన్నారు. అధికారులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

గోశాలకు కొట్టేసాయి మిత్రుల విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ గోశాలకు ధర్మకర్తల మండల చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మిత్రబృందం రూ. 50 వేలు సోమవారం విరాళంగా అందజేశారు. కొట్టే సాయిని ఆయన మిత్రులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు.

కుంభాభిషేకంలో ఎంఎల్ఎ నాని

ప్రజాశక్తి - చంద్రగిరి : చంద్రగిరి మండలం, కాశిపెంట్ల పంచాయితీ దిగువ కాశిపెంట్ల గ్రామంలో శ్రీ వినాయక స్వామి ఆలయ నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిగువ కాశిపెంట్ల గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు మొరవ పారే కాలువ గత వైసిపి పాలనలో కోతకు గురయిందని, కానీ అప్పటి నాయకులు పట్టించుకోలేదని రైతులు ఎమ్మెల్యేకి తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారించాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గౌస్ భాషా, మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ మూర్తి, కార్యదర్శి కొండూరు ప్రవీణ్, సక్కూరు ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో అంతర్జాతీయ కేలిబర్ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు లైబ్రరీ సైన్స్, ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రం, గాంధీనగర్ గుజరాత్ సంయుక్త ఆధ్వర్యంలో కాలిబర్ 2025 మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు, అంబేద్కర్ యూనివర్సిటీ ఇంచార్జి విసి ఆచార్య విజయభాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047 కు అనుగుణంగా సమాచార సేవలు అందించాలని సూచించారు. ఇన్ఫ్లిబ్నెట్ డైరెక్టర్ ఆచార్య దేవకి మదల్లి మాట్లాడుతూ తాము దేశంలోని వివిధ యూనివర్సిటీలలో మహాసభలు నిర్వహించి గ్రంథాలయ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

డయల్ యువర్ సిఎండికి 67 ఫిర్యాదులు

సిఎండి శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఎపిఎస్పిడిసిఎల్ నిర్వహిస్తున్న 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 67 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్ మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్ల మార్పు, లో-ఓల్టేజ్ సమస్య. ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ అంశాలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. గతంలో 'డయల్ యువర్ సిఎండి' ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలలో అధిక శాతం సమస్యల్ని ఇప్పటికే పరిష్కరించామన్నారు. సాంకేతికపరమైన అడ్డంకులున్నవి మాత్రమే పెండింగులో వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాక, వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ అండ్ హెచ్ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

ముగిసిన ప్రెసిడెన్షియల్ అకాడమీ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు హైదరాబాదులోని లకిడికాపూల్లో ఉన్న స్థానిక హోటల్లో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అకాడమీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి వివిధ ప్రాంతాల ప్రెసిడెంట్లు, రీజనల్ ప్రెసిడెంట్లు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్లు, క్లబ్ ప్రెసిడెంట్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ ప్రెసిడెంట్ మాధవి పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను నేషనల్ బోర్డ్ మెంబర్స్ విఐపి మెంబర్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులైన డాక్టర్ గంప నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ యువతకు నైపుణ్యం కావాల్సిన అవసరం ఉందని ఇందుకు ఇంపాక్ట్ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ప్రెసిడెంట్ తహసూనిసా బేగం, వీఐపీ మెడల్ ప్రశంస సర్టిఫికెట్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు డాక్టర్ గంప నాగేశ్వరరావు, నేషనల్ ప్రెసిడెంట్ మాధవి, పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను, ఆర్గనైజేషన్ సెక్రటరీ రామచంద్రుడు పాల్గొన్నారు.

స్విమ్స్ వైద్య విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ ఆధ్వర్యంలో తిరుపతి, గ్రాండ్ రిడ్జ్ హోటల్లో ఈ నెల 15, 16వ తేదీల్లో రెండు రోజుల పాటు 16వ వార్షిక నేషనల్ లంగ్ క్యాన్సర్ కాన్ఫరెన్స్ (నలకౌన్) జరిగింది. ఈ జాతీయ సదస్సులో స్విమ్స్ మెడికల్ అంకాలజీ విభాగం పిజి వైద్య విద్యార్థులు రెండు బహుమతులు సాధించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. జాతీయ సదస్సులో పేపర్ ప్రజంటేషన్ విభాగంలో డాక్టర్ నితిన్ ఇనగంటి ద్వితీయ బహుమతి, క్విజ్ పోటీలో డాక్టర్ భవిత దుగ్గిని ద్వితీయ బహుమతి పొందారు. స్విమ్స్ మెడికల్ అంకాలజి విభాగాధిపతి డాక్టర్ భార్గవి ఆధ్వర్యంలో పిజి వైద్య విద్యార్థులు సోమవారం స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు.

ఎస్ఏ -1 పరీక్షల పరిశీలన

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎస్.ఏ-1 సోషియల్ పరీక్షలను సోమవారం విద్యా శాఖఅధికారి ముని సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష నిర్వహణా విధానం, ప్రశ్నాపత్రాల పంపిణీ, పర్యవేక్షణా వ్యవస్థ, పరీక్షా కేంద్రంలో సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల మీద శ్రద్ధ వహించాలని ఆయన తెలియజేశారు.

సావిత్రికి డాక్టరేట్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకురాలుగా పనిచేస్తున్న డాక్టర్ కే.సావిత్రి పి.హెచ్.డి పట్టా పొందారు. గుంటూరు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి చెందిన డాక్టర్ బి.వెంక టేశ్వర రెడ్డి పర్యవేక్షణలో రోల్ ఆఫ్ ద పొలిటికల్ స్కూల్స్ ఇన్ ద ప్రొపగేషన్ ఆఫ్ కమ్యూనిస్ట్ ఐడియా లజీ ఇన్ ఆంధ్ర 1934-56 అనే అంశంపై కె.సావిత్రి పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు పిహెచ్డి పట్టా ప్రదానం చేయడం జరిగిందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిశోధన, అభివృద్ధి మండలి కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి, అధ్యాపకులు సావిత్రికి అభినందనలు తెలిపారు.

ఎదగాలంటే చదవాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఎదగాలంటే పుస్తకాలు బాగా చదవాలని ప్రముఖ రచయిత, కవి డాక్టర్ వి ఆర్ రాసాని అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీకాళహస్తి గ్రేడ్-1 గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాసాని హాజరయ్యారు. పుస్తక పఠనం ద్వారా కలిగే లాభాలను వివరించారు. ఎన్ని మంచి పుస్తకాలు చదివితే జీవితంలో అంత ఎత్తుకు ఎదుగుతారని వివరించారు. రచయిత డాక్టర్ ఉమాదేవి, తిరుపతి గ్రంథాలయ అధికారి శివప్రసాద్ గౌడ్, లావణ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రతిపాదికన కంప్యూటర్ బోధించేందుకు లెక్చరర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సింహాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూటర్స్ కోర్సులు చేసిన వారు ఈ నెల 20వ తేదీ స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు సర్టిఫికెట్లతో హాజరుకావాలని, పి జి 55 శాతంతో, నెట్/ సెట్ తో పాటు పి.హెచ్.డి.ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

వృద్ధుల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భరద్వాజ తీర్థం, కంచి కామకోటి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు శ్రీకాళహస్తి న్యాయ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వృద్ధుల చట్టాలపై సోమవారం అవగాహన కల్పించారు. జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ వృద్ధులను పరామర్శించి, ఉచిత న్యాయం గురించి తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. న్యాయ సలహాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 సంప్రదించాలని కోరారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన దొన్నేపూడి నాగేంద్రబాబు దంపతులు సోమవారం రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఈవో బాపిరెడ్డికి అందజేశారు.

శివుని దర్శించుకున్న శివకృష్ణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఐటీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవ భక్తుని శివకృష్ణ సోమవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి తిరుపతి పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు యాచేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు ఖాదర్లు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు.

క్రైం న్యూస్

చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి - పాకాల: పాకాల మండలం, దామలచెరువు పంచాయితీ, కుక్కలపల్లిచెరువులో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం ఉదయం పది గంటల ప్రాంతంలో మృతదేహం చెరువులో నీటిపై తేలుతుండగా స్థానికులు గుర్తించి, పాకాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో మృతదేహన్ని వెలికి తీశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు, హత్య లేక ఆత్మహత్య అని తేలాల్సివుంది.

పురుగు మందు తాగి కూలీ మృతి

మృతి చెందిన వెంకటయ్య

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కాటూరు ఎస్టీ కాలనీకి చెందిన కోట్లపాటి వెంకటయ్య(40) సోమవారం ఉదయం పురుగుల మందు తాగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు కోట్లపాటి వెంకటయ్యకు ఇంతకు ముందు వివాహమై, భార్య విడిపోవ డంతో సిమ్రాన్ను రెండవ వివాహం చేసుకున్నాడని, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. భార్యాభర్తలిద్దరూ కూలి పని చేసుకుని జీవిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం కాలంగా వెంకటయ్య మద్యానికి బానిసై, పనులకు పోకపోవడంతో ఇల్లు గడవడం కష్టమవుతోందని భార్య చాలాసార్లు మందలించేదని తెలిపారు. గత మూడు రోజులుగా మద్యం సేవించి ఇంటిని పట్టించుకోక పోవడంతో భార్య పుట్టింటికి వెళ్లిందని తెలిపారు. దీంతో వెంకటయ్య పురుగుల మందు తీసుకొని భార్య పుట్టింటికి వెళ్లి మద్యంతో పాటు పురుగులు మందు తాగానని భార్యకు చెప్పడన్నారు. ఆమె బంధువుల సహాయంతో వెంకటయ్యను శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్కు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వీధుల్లో పారుతున్న డ్రైనేజీ నీరు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బిఎన్ కండ్రిగ మండలం, వేణుగోపాలపురం పంచాయతీ, కమ్మవారిపాలెంలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకీ తీవ్రంగా మారుతోంది. కాలువలు ఎప్పటికప్పుడు పొంగి పొర్లుతూ దుర్వాసన వెదజల్లుతున్నాయి. పిల్లలు, పెద్దలు, వృద్ధులు వచ్చే దుర్గంధంతో తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు. శీతాకాలం, వర్షాకాలం ఏ కాలమైనా పరిస్థితి మారక పోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అనేక సార్లు పంచాయతీ అధికారులకు సమస్యను తెలియజేసినా స్పందన లేకపోవడం బాధాకరం. ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గ్రామస్థులలో ఆగ్రహం రేకెత్తిస్తోంది. స్థానికులు వెంటనే శాశ్వత పరిష్కారం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీ శుభ్రపరచడం, పైపులు మార్చడం, సరైన ప్రవాహం ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోకపోతే గ్రామం వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. తూత్వరిత గతిన ప్రభుత్వం, పంచాయతీ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE TIRUPATI
I.A.No. 235/2025
H.M.O.P.No.194/2023
Between
K. Sireesha ...Petitioner/Respondent
Vs
Kaveti Ramesh Babu ...Respondent/Petitioner
NOTICE TO THE RESPONDENT
Kaveti Ramesh Babu S/o. Kaveti Ramachandraiah, D.No. 2/142, Near Cherlopalli, Back side of H.P.Petrol Bunk, Pudipatla village & Post, Tirupati Dist
Please take notice that the above petitioner filed petition against you to condone the delay in filling the petition for set aside exparte decree dt 18.9.2024 and case is posted to 25.11.2025 for your apperance you shall appear on 25.11.2025 at 10:30 am by advocate or in person if you fail to appear the case will be decided in your absence.
A.SURENDRA NAIDU, M.A. LLB
M. RAVI KUMAR
Advocate Tirupati

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE TIRUPATI
I.A.No. 236/2025
H.M.O.P.No.194/2023
Between
K. Sireesha ...Petitioner/Respondent
Vs
Kaveti Ramesh Babu ...Respondent/Petitioner
NOTICE TO THE RESPONDENT
Kaveti Ramesh Babu S/o. Kaveti Ramachandraiah, D.No. 2/142, Near Cherlopalli, Back side of H.P.Petrol Bunk, Pudipatla village & Post, Tirupati Dist
Please take notice that the above petitioner filed petition against you for set aside exparte decree dt 18.9.2024 and case is posted to 25.11.2025 for your apperance you shall appear on 25.11.2025 at 10:30 am by advocate or in person if you fail to appear the case will be decided in your absence.
A.SURENDRA NAIDU, M.A. LLB
M. RAVI KUMAR
Advocate Tirupati

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE OF TIRUPATI (SENIOR DIVISION)
A.S.No. 184 OF 2024
Between
Yelloji Munikumari ...Appellant
And
Tangasala Sanjeevi Achary (died) & others ...Respondents
APPEAL NOTICE TO RESPONDENT Nos. 4, 5 & 6
4. S.Kankadurga, w/o Mohanachari, D/o T.Sanjeevi Achari, D.No.11-1-3147, Gandhi Road, Tirupati.
5. P.Umasundari, w/o P.Chitti Babu. d/o T.Sanjeevi Achari, D.No.11-1-3147, Gandhi Road, Tirupati.
6. Y.Rajalakshmi, w/o Y.Raghu, d/o T.Sanjeevi Achari, D.No.11-1-3147, Gandhi Road, Tirupati.
The above Appeal stands posted to 5th day of December 2025 for appearance of Respondent Nos. 4, 5 & 6 by name S.Kankadurga, P.Umasundari & Y.Rajala kshmi. Hence the Respondent Nos. 4, 5 & 6 to appear before this Hon'ble court either in person or through their counsel on 05-12-2025 at 10:30AM; else the matter will be decided exparte.
K.S. VASU, B.Com., B.L.,
ADVOCATE FOR APPELLANT

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (JUNIOR DIVISION): VENKATAGIRI
E.P.NO. 35 of 2024 In O.S. No.157 OF 2021
Moramreddy Yellareddy ...Petitioner/Decree Holder
VS
Chinthamanu Venkatapathi ...Respondent/Judgement Debtor
SUMMONS TO RESPONDENT/ JUDGEMENT DEBTOR BY WAY OF SUBSTITUTE SERVICE
Chinthamanu Venkatapathi, Civilcontractor, S/o Penchalaiah,Residing at D.Vaddipalli Village, Dakkili Mandal, SPSR Nellore District.
Whereas the petitioner/Decree Holder has instituted a E.P against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the E.P or who shall be accompanied by some other person able to answer all such questions on the date 24-11-2025 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the E.P. will be heard and determined in your absence.
Hearing date: 24-11-2025
V. CHENCHU KRISHNAIAH, ADVOCATE, VENKATAGIRI, CONTACT NO : 9985398129.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION): GUDUR
H.M.O.P.NO. 139 of 2025
Kollapudi Chandra Sekhar ....Petitioner
VS
Kollapudi Bhargavi ....Respondent
SUMMONS TO RESPONDENT BY WAY OF SUBSTITUTE SERVICE
Kollapudi Bhargavi, D/o.Nadella Muni Sekhar, W/o.K.Chandra Sekhar, Residing at Bhavani Nagar, Tirupathi Town & District.
Whereas the petitioner has instituted a Divorce petition against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the in the above Divorce petition or who shall be accompanied by some other person able to answer all such questions on the date 28-11-2025 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the H.M.O.P. will be heard and determined in your absence.
Hearing date: 28-11-2025
V. CHENCHU KRISHNAIAH, ADVOCATE, VENKATAGIRI, CONTACT NO : 9985398129.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE(JUNIOR DIVISION): VENKATAGIRI
E.P.NO. 20 of 2025 In O.S. No. 46 OF 2020
Moramreddy Gopal Reddy ....Petitioner/Decree Holder
VS
Chinthamanu Venkatapathi ...Respondent/Judgement Debtor
SUMMONS TO RESPONDENT/ JUDGEMENT DEBTOR BY WAY OF SUBSTITUTE SERVICE
Chinthamanu Venkatapathi, Civilcontractor, S/o Penchalaiah,Residing at D.Vaddipalli Village, Dakkili Mandal, SPSR Nellore District.
Whereas the petitioner/Decree Holder has instituted a E.P against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the E.P or who shall be accompanied by some other person able to answer all such questions on the date 24-11-2025 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the E.P. will be heard and determined in your absence.
Hearing date: 24-11-2025
V.CHENCHU KRISHNAIAH, ADVOCATE, VENKATAGIRI, CONTACT NO:9985398129.